# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 390 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.08.06.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# కొరివి దెయ్యాలను తరిమికొట్టాలి రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవిత వ్యాఖ్యలను బేస్ చేసుకుని రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజాపాలన – ప్రగతి బాట బహిరంగసభలో ప్రసంగించారు. తాను చేసిన పనులను ఏకరవు పెడుతూనే..బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. ఆ ఇంటి బిడ్డనే చుట్టూ దయ్యాలు ఉన్నాయని బయటపెట్టినా ఆ దయ్యాల నాయకుడు సమాధానం చెప్పడం లేదని కేసీఆర్ పై విమర్సలు గుప్పించారు. అది బీఆర్ఎస్ కాదు డీఆరెస్.. భారత రాష్ట్ర సమితి కాదు దెయ్యాల రాష్ట్ర సమితి ..ఈ కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేరల వరకు తరిమికొట్టాలన్నారు. పదేళ్లు దోచుకుతిన్న రాబందులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని ఒక్క నోటీసు ఇస్తేనే ఆయన ఆగమాగం అవుతున్నారని మండిపడ్డారు. జవాబు చెప్పాల్సింది పోయి విమర్శలు చేస్తున్నారని అన్నారు. ముందు కవిత అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ సభలో తాను చేసిన పనులను అన్నీ రేవంత్ చెప్పుకున్నారు కానీ బీఆర్ఎస్ పై సమయానుకూలంగా విరుచుకుపడటమే రేవంత్ స్పీచ్ హైలెట్ అనుకోవచ్చు. కవిత చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ఏమీ మాట్లాడలేకపోతున్నారు. ఈ అంశాన్ని రేవంత్ హైలెట్ చేశారు. కేసీఆర్ అసలు బయటకు రావడం లేదు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలోనూ పాల్గొనలేదు. కవిత ఇష్యూతో బీఆర్ఎస్ పై మరింతగా ఎటాక్ చేసేందుకు రేవంత్ రెడ్డి ఎప్పుడూ సన్నద్ధంగా ఉంటారని మరోసారి స్పష్టమయింది.

# రేపే రేవంత్ మంత్రివర్గ విస్తరణ

## కొత్తగా వీరికే ఛాన్స్, ఇద్దరు ఔట్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

ఎట్టకేలకు తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. కొంత కాలంగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఢిల్లీలోనూ కసరత్తు జరిగింది. సామాజిక సమీకరణాల సమతుల్యత పేరుతా వాయిదా పడుతూ వచ్చింది. అయితే, ఇప్పుడు ఏఐసీసీ మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గంలోకి తీసుకునే వారి పేర్ల జాబితాకు ఢిల్లీ ఆమోద ముద్ర వేసింది. శాఖల్లోనూ మార్పులు ఖాయమయ్యాయి.

రేపే విస్తరణ

రేపు(ఆదివారం) తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ కు ముహూర్తం ఖరారైంది. ముగ్గురు లేదా నలుగురు వరకు చోటుండే అవకాశం ఉంది. తొలుత అయిదుగురు వరకు ఛాన్స్ ఉంటుందని భావించినా.. ముగ్గురి పేర్లకు ఇప్పటి వరకు ఆమోదం లభించింది. ఆషాఢ మాసము ప్రారంభం అవుతుండటం తో విస్తరణ వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్ కోరారు. దీనికి ఏఐసీసీ ఆమోదం తెలపటంతో ఆదివారం విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కుల గణన, బీసీ రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదే బాటలో మంత్రివర్గ విస్తరణలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని నిర్ణయించినట్లు సమా చారం. ఐదు మంత్రి పదవుల్లో రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించాలనే నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది.

ఛాన్స్ దక్కేదెవరికి

ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. ఇక.. మంత్రివర్గంలో ఒకరిద్దరికి స్థానచలనం తప్పదనే చర్చ వినిపిస్తోంది. మంత్రులు గా తొలిగించిన వారికి పార్టీలో బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలకు గురైన మంత్రితో



పాటుగా.. మరో మంత్రి పేరు తెర మీదకు వస్తోంది. కాగా, సామాజిక సమీకరణాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, తాజాగా ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్న విజయశాంతికి మంత్రి పదవి ఖాయమని తెలుస్తోంది. నల్గొండ జిల్లాకు చెందిన రేవంత్ సన్నిహిత నేత అద్దంకి దయాకర్ ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు రేసులో ఉండగా.. ఇప్పుడు దయాకర్ పేరు తెర మీదకు వచ్చింది. దీంతో, ఈ ఇద్దరిలో ఎవరికి చివరికి అవకాశం దక్కుతుందనేది కీలకంగా మారుతోంది.

కాగా, కాంగ్రెస్ అధినాయకత్వం మాత్రం మంత్రివర్గ విస్తరణ ద్వారా కొత్త సమస్యలు రాకుండా చూడాలని పార్టీ నేతలకు స్పష్టం చేసింది. త్వరలో ఆషాడ మాసం ప్రారంభం కానుంది. దీంతో, ముందుగా ముగ్గురితో మంత్రివర్గ విస్తరణ ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. దీని ద్వారా వచ్చే స్పందనలకు అనుగుణంగా మిగిలిన బెర్తులు పూర్త చేయాలనేది పార్టీ ఆలోచనగా తెలుస్తోంది. అయితే, పార్టీ నతేలు మాత్రం మంత్రివర్గ విస్తరణ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విస్తరణ పైన ఓపెన్ గా స్పందించేందుకు పార్టీ నేతలు నిరాకరిస్తు న్నారు. ఇక వేళ రేపు విస్తర ణ వాయిదా పడితే ఈ నెల 22వ తేదీలోగా మాత్రం మంత్రివర్గ ప్రక్షాళనతో పాటుగా టీపీసీసీ కార్యవర్గం సైతం అధికారికంగా ఖరారు కానుందని సమాచారం.

# సోనియా గాంధీకి అస్వస్థత



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

శిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలింపు సోనియా గాంధీకి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు.

# తప్పంతా కాంగ్రెస్ ఎమ్మెల్యేలదేనా?

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జనంలోకి పోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

హైదరాబాద్ నుంచే పనులు చక్కబెడుతున్నారని సందర్భం కుదిరినప్పుడల్లా క్లాస్ పీకుతున్నారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా అదే అంటున్నారు. ఎమ్మెల్యేల తీరు వల్లనే అసంతృప్తి వస్తుందన్నట్లుగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పెద్దలు ఎమ్మెల్యేలు తమను తప్పు పడుతున్నారు కానీ.. సమస్యలను పట్టించుకునేందుకు ఆసక్తి చూపించడం లేదన్న అసంతృప్తిలో ఉన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉందంటే అది ప్రభుత్వం వల్ల లేకపోతే ఎమ్మెల్యేల వల్ల కాదు.. ఇరు వర్గాల వల్ల అవుతుంది.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు “పవర్” సమస్య !

కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో అసంతృప్తి ఉంది. తాము ఎమ్మెల్యేలమేనా కాదా అన్న డౌట్ చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే నియోజకవర్గాల్లో చిన్న పనులు చేయడానికి కూడా కిందా మీదా పడాల్సి వస్తుంది. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం అన్నది గగనంగా మారింది. అదే సమయంలో క్యాడర్ కు పనులు చేయించలేకపోతున్నారు. వారికి పనులు ఇవ్వలేకపోతున్నారు. ఇలాంటి సమస్యలను ఎమ్మెల్యేలు తరుచూ పెద్దల దృష్టికి



తీసుకెళ్తున్నా పరిష్కారం దొరకడం లేదు. అది వారి సమస్య. కానీ పట్టించుకోవడంలేదు.


పథకాల అమలులో ప్రణాళికా లోపం

కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పథకాలు అమలు చేశామని చెబుతోంది. వాటిని ఎమ్మెల్యేలు ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారని అంటున్నారు. కానీఈ పథకాల అమలులో ప్రజా ప్రతినిధులకు ఎంత మేరకు పాత్ర ఇచ్చారన్నది అర్థం కాని విషయం. రెండు లక్షల రుణమాఫీ చేసినప్పుడు ఎమ్మెల్యేల ద్వారానే (మిగతా 2లో)






# మోదీకి పెళ్లి కార్డు పంపిన తెలంగాణ వాసి రిటర్న్ గిఫ్ట్ ఇదే!



प्रधान मंत्री
Prime Minister

New Delhi
ज्येष्ठ 09, शक संवत् 1947
30 May, 2025

Smt. Maddela Suguna Ji,

Congratulations on the wedding of **Shiva Kumar** with **Lalitha**.
May their marriage be blessed with constant joy, good health and success.

With blessings,

(Narendra Modi)

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

తెలంగాణ మహబూబాబాద్ జిల్లా బయ్యారానికి చెందిన మద్దెల సుగుణ, శోభన్‌బాబు దంపతుల కుమార్తె గౌతమి వివాహం 2022 ఫిబ్రవరి 20న జరిగింది. పెళ్లికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తూ ఆమె PMO కు లేఖ రాయగా, శుభాకాంక్షలతో కూడిన లేఖ ప్రధాని కార్యాలయం నుంచి వచ్చింది. మళ్లీ ఇప్పుడు 2025 మే 23న గౌతమి సోదరుడు శివకుమార్ పెళ్లికి ప్రధాని కార్యాలయానికి ఆహ్వాన పత్రిక పంపగా, రిటర్న్ గిఫ్ట్‌గా గురువారం మరోసారి మోదీ ఆశీర్వాదంతో లేఖ అందింది.




## మొదటి పేజీ తరువాయి

# తప్పంతా కాంగ్రెస్ ఎమ్మెల్యేలదేనా?

అంతా చేయించాల్సింది. వారేం చేయకపోయినా ముందుగా ప్రచారం చేసుకునే కార్యక్రమాలను అయినా చేపట్టాల్సింది. అదొక్కటే కాదు.. అన్ని పథకాల అమల్లోనూ ఇలాంటివే కనిపిస్తున్నాయి. వారు కూడా కొంత మంది క్యాడర్ కు పథకాలు అందించలేకపోతూండటంతో అరకొరగా ఇస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది.

తప్పు ఎమ్మెల్యేలదే కాదు.. ప్రభుత్వ పెద్దలది కూడా !

ఎమ్మెల్యేలపై వ్యతిరేకత పెరగడం అంటే.. కేవలం వారి వ్యవహారశైలితో మాత్రమే కాదు.. ప్రభుత్వం నుంచి వారికి సహకారం లేదని కూడా అనుకోవచ్చు. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో ఎక్కువ ఇదే అభిప్రాయం ఉంది. అందుకే సీఎం రేవంత్ రెడ్డి వారితో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఎంత వరకు వర్కవుట్లు అయితే.. అంతగా ఎమ్మెల్యేలపై పాజిటివ్ పెరుగుతుంది. అంతిమంగా అది పార్టీకే మేలు చేస్తుంది. రెండు వర్గాలు ఇప్పుడు సమన్వయం చేసుకోవాల్సిన సమయం ఇది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సుమ దంపతులు!



**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 7**

తిరుమల తిరుపతి వెంక టేశ్వర స్వామిని యాంకర్ సుమ, నటుడు రాజీవ్ కనకాల దంపతులు తిరుమల శ్రీవారిని శనివారం రోజు ఉదయం దర్శించుకు న్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామి వారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లిన యాంకర్ సుమ, నటుడు రాజీవ్ కనకాల దంపతులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనా యకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్ర సాదాలను అందజేశారు. అదే విధంగా లోకసభ ఎంపీ బి.కె పార్థసారథి సైతం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి మెట్లభక్తులకు తిరుపతిలో టోకెన్లు మరోవైపుశ్రీవారి మెట్ల మార్గం నుంచి తిరుమలకు వెళ్లే భక్తులకు తిరుపతిలోని అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో ఎస్ఎస్‌డీ టోకెన్ల పంపిణీ ప్రక్రియను టీటీడీ శుక్రవారం సాయంత్రం నుంచి ప్రారంభించింది. ఇందుకు అధికారులు 10 కౌంటర్లతో పాటు అదనంగా మరో 4 కౌంటర్లను ఏర్పాటు చేశారు.

# జక్లేర్ చెరువు కట్టపై గల అద్వానపు రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

**సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ .**




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా. ఉట్కూర్..మండల పరిధిలోని జక్లేర్ గ్రామ చెరువు కట్టపై రహదారి అధ్వానంగా ఉందని తక్షణమే రహదారికి మరమ్మతులు చేపట్టాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ జక్లేర్ చెరువు కట్టపై గల రహదారిపై నిరంతరం అనేక వందల వాహనాలు తిరుగుతుంటాయని రహదారి కంకరమయమై ప్రయాణికుల ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.ఈ వినతి పత్రం అందించిన వారిలో దొరోల్ల కృష్ణయ్య,కిష్టప్ప ఉన్నారు.

# మంత్రివర్గ విస్తరణకు వేళాయె..వాకిటి శ్రీహరికి ఛాన్స్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా ఊపినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. నేడు క్యాబినెట్ విస్తరణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఇవాళ రాజ్ భవన్ నుంచి ఈ మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉ ందని సమాచారం. దీంతో బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి బెర్త్ ఖాయమైనట్లు ఉమ్మడి మహబూబ్నగర్. జిల్లాలో జోరుగా ప్రచారం జరుగుతుంది.

# త్యాగానికి ప్రతీక బక్రీద్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలో స్థానిక ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విఘ్నేష్, సూర్యప్రకాష్ రెడ్డి, నారాయణ రెడ్డి, బాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శివరాములు,ఖుర్షీద్ సాబ్,అరాఫత్, సలీం తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కాగార్ తాజాగా మరో అగ్రనేత హతం!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

మొన్న నంబాల నిన్న సుధాకర్ నేడు భాస్కర్ వరుసగా జరుగుతూన్న ఎన్‌కౌంటర్ల ద్వారా మావోయిస్టు పార్టీ కీలక నేతలను కోల్పోతోంది. చత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. బీజాపూర్ లోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శు క్రవారం(జూన్ 06) భద్రతా బలగాలు – మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పుల్లో ఆడెల్లు అలియాస్ భాస్కర్ ప్రాణాలు కోల్పోయాడు. ఆడెల్లు అలియాస్ భాస్కర్ తెలంగాణకు చెందినవారే. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పోచ్చెర ఆయన స్వస్థలం. తెలంగాణ రాష్ట్ర కమిటీలో కీలక నేతగా ఉన్నారు. గతంలో అనేక ఎన్‌కౌంటర్ల నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారు. అనేక ఆపరేషన్లలో పాల్గొన్న ఆడెల్లుపై 25లక్షల రూపాయల రివార్డ్ కూడా ఉంది. భాస్కర్ ప్రస్తుతం తెలంగాణ ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యునికి పనిచేస్తున్నారు. అతనిపై చత్తీస్‌గఢ్‌లో రూ.25 లక్షలు, తెలంగాణలో రూ.20 లక్షలు.. మొత్తం 45 లక్షల రూపాయల రివార్డ్ ఉంది.

# రాజకీయ లబ్ది కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ప్రచారంమాజీ మంత్రి హరీష్ రావు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు,విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వా యర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగి లోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించి నవ స్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాల కు నీరు అందించొచ్చు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణ హిత-చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగే ళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించ కుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహిత-



చేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించక ముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు.ప్రాణహిత %-% చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందు చూపుతో కాళేశ్వ రం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్న రం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్ల లో 141 నీటి నిల్వ సామర్థ్యం ఉందన్నారు. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీఎంసీల నీటి నిల్వ ఉంటుంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షా లు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకు న్నామన్నారు.

# మహిళ ఎస్ ఐతో దురుసుగా ప్రవర్తించినఏడుగురుఅరెస్ట్






**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 7**

ఖమ్మం జిల్లా కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధినిర్వహణలో ఉన్న ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

## రెండో రోజు అనగా శనివారం వాస్తు హోమం, రుద్ర హోమం, శ్రీరామ హోమం, క్షీరాధివాసము, బలిహరణతో కూడిన గ్రామ ప్రదక్షిణ, ధాన్యాధివాసం, వస్త్రాధివాసం





**వరంగల్ నివాస్ ప్రతినిధి**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం బొడ్డు చింతల పెల్లి గ్రామంలో రెండవ రోజు ఘనంగా హోమాలు జరగడం జరిగింది భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రేపే రేవంత్ మంత్రివర్గ విస్తరణ కొత్తగా వీరికే ఛాన్స్- ఇద్దరు ఔట్

## విజయశాంతి, అద్దంకి దయాకర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

ఎట్టకేలకు తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. కొంత కాలంగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఢిల్లీలోనూ కసరత్తు జరిగింది. సామాజిక సమీకరణాల సమతుల్యత పేరుతా వాయిదా పడుతూ వచ్చింది. అయితే, ఇప్పుడు ఏఐసీసీ మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గంలోకి తీసుకునే వారి పేర్ల జాబితాకు ఢిల్లీ ఆమోద ముద్ర వేసింది. శాఖల్లోనూ మార్పులు ఖాయమయ్యాయి. ఆదివారం తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ కు ముహూర్తం ఖరారైంది. ముగ్గురు లేదా నలుగురు వరకు చోటుండే అవకాశం ఉంది. తొలుత ఐదుగురు వరకు ఛాన్స్ ఉంటుందని భావించినా.. ముగ్గురి పేర్లకు ఇప్పటి వరకు ఆమోదం లభించింది. ఆషాఢ మాసము ప్రారంభం అవుతుండటం తో విస్తరణ వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్ కోరారు. దీనికి ఏఐసీసీ ఆమోదం తెలపటంతో ఆదివారం విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. ఇక.. మంత్రివర్గంలో ఒకరిద్దరికి స్థానచలనం తప్పదనే చర్చ వినిపిస్తోంది. మంత్రులుగా తొలిగించిన వారికి పార్టీలో బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలకు గురైన మంత్రితో



పాటుగా.. మరో మంత్రి పేరు తెర మీదకు వస్తోంది. కాగా, సామాజిక సమీకరణాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, తాజాగా ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్న విజయశాంతికి మంత్రి పదవి ఖాయమని తెలుస్తోంది. నల్గొండ జిల్లాకు చెందిన రేవంత్ సన్నిహిత నేత అద్దంకి దయాకర్ ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు రేసులో ఉండగా.. ఇప్పుడు దయాకర్ పేరు తెర మీదకు వచ్చింది. దీంతో, ఈ ఇద్దరిలో చివరికి ఎవరికి అవకాశం దక్కుతుందనేది కీలకంగా మారుతోంది.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు





**నివాస్ న్యూస్ కొత్తగూడెం :**

కొత్తగూడెం మేదరబస్తి తాటిపల్లి రెసిడెన్సి లో ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి మాజీ ఉ పసర్పంచ్ పాంచనపరుపు మహేష్ సోదరీమణి కొత్తపల్లి వసంత సుబ్బయ్య దంపతులు నూతన గృహప్రవేశం మరియు సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమములో లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు,ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్,లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు తుంపిరి ప్రసాద్,నక్క మధు మరియు గోనె సురేష్, తంబళ్ల శ్రీను,ఐకి సత్యనారాయణ, నున్న శివప్రసాద్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నివాస్ న్యూస్ ఆదివారం.08.06.2025

# మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కగార్ తాజాగా మరో అగ్రనేత హతం!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7

మొన్న నంబాల నిన్న సుధాకర్ నేడు భాస్కర్ వరుసగా జరుగుతూన్న ఎన్‌కౌంటర్ల ద్వారా మావోయిస్టు పార్టీ కీలక నేతలను కోల్పోతోంది. చత్తీస్ఘడ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. బీజాపూర్ లోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం(జూన్ 06) భద్రతా బలగాలు – మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పుల్లో ఆడెల్లు అలియాస్ భాస్కర్ ప్రాణాలు కోల్పోయాడు. ఆడెల్లు అలియాస్ భాస్కర్ తెలంగాణకు చెందినవారే. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పోచ్చెర ఆయన స్వస్థలం. తెలంగాణ రాష్ట్ర కమిటీలో కీలక నేతగా ఉన్నారు. గతంలో అనేక ఎన్‌కౌంటర్ల నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారు. అనేక ఆపరేషన్లలో పాల్గొన్న ఆడెల్లుపై 25లక్షల రూపాయల రివార్డ్ కూడా ఉంది. భాస్కర్ ప్రస్తుతం తెలంగాణ ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యునికి పనిచేస్తున్నారు. అతనిపై చత్తీస్‌గఢ్‌లో రూ.25 లక్షలు, తెలంగాణలో రూ.20 లక్షలు.. మొత్తం 45 లక్షల రూపాయల రివార్డ్ ఉంది.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచండిజిల్లా కలెక్టర్



భూపాలపల్లి జిల్లా నివాస్ జూన్ 07

సర్కారు బడుల్లో విద్యార్థు ల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 19వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై విద్యా, సంక్షేమ శాఖలు, డిఆర్డీఓ, పంచాయతి, కార్మిక, మున్సిపల్, మెప్మా తదితర శాఖల అధికారులతో నిర్వ హించిన సమావేశంలో జిల్లా కలెక్టర్, మాట్లాడారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యం లో "బడిబాట కార్యక్రమా న్ని జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 6 నుండి 19వ తేదీ వరకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూ నిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇవన్నీ ప్రజలకు తెలియ చెప్పి అధిక సంఖ్యలో విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పాఠశాలాలల్లో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశా రు.ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 450 పాఠశాలలు ఉండగా, అందులో 34 పాఠశాలల్లో విద్యార్థులు నమోదు కాలే దని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని వివరించారు.


# మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా ఫొటో బయటకు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7

25 ఏళ్ల తరువాత భద్రతా బలగాలకు దొరికిన హిడ్మా ఫొటో. పి ఎల్ జి ఏ ఒకటో బెటాలియన్ కమాండర్ గా కొనసాగుతున్న హిడ్మా. అతడి కోసమే, ప్రస్తుతం నేషనల్ పార్క్ ని జల్లెడ పడుతున్న వందలాది జవాన్లు.

# ఇక నుంచి పిన్ కోడ్తో పనిలేదిక పక్కా లొకేషన్ కోసం డిజిపిన్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7

బహుమతులు పంపాలన్నా, ఉత్తరాలు రాయాలన్నా చిరునామాలో పిన్కోడ్ రాయడం తప్పనిసరి. ఆ పిన్కోడ్ ఆధారంగా కచ్చితమైన చిరునామా కనుక్కోవడం ఒక్కోసారి కష్టంగా మారుతుంది. ఈ సమస్యకు ఫుల్స్టాప్ పెట్టేందుకు పోస్టల్ శాఖ డిజిటల్ అడ్రస్ సిస్టమ్ 'డిజిపిన్'ను తీసుకొచ్చింది. మీరున్న నివాసాన్ని కచ్చితత్వంతో గుర్తించేందుకు 10 అంకెల ఆల్ఫాన్యూమరిక్ కోడ్ ఈ డిజిపిన్. స్పష్టమైన చిరునామాలు లేని ప్రాంతాల్లో ఇది అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది.

# రైలు ఎక్కబోయి జారి పడి యువకుడు మృతి



వరంగల్ నివాస్ న్యూస్ జూన్ 7

తెలంగాణ హనీమూన్‌కు బయలుదేరిన నవ దంపతుల ప్రయాణం విషాదంగా ముగిసింది. వరంగల్‌కు చెందిన ఉరగొండ సాయి(28)కి 3 నెలల క్రితం వివాహమైంది. హనీమూన్‌కు గోవా వెళ్లడం కోసం శుక్రవారం ఉదయం భార్య, బావమరిది, స్నేహితులతో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కారు. వాటర్ బాటిల్ కొనేందుకు సాయి వెళ్లగా రైలు బయలుదేరడంతో స్నేహితులు చైన్ లాగారు. దీంతో ఆర్పీఎఫ్ పోలీసులు ప్రశ్నించగా సాయి ఫైన్ చెల్లిస్తామని.. వదిలిపెట్టమని కోరుతుండగా రైలు బయలుదేరింది. దీంతో అతడు రైలు ఎక్కేందుకు ప్రయత్నించగా కాలు జారి రైలు, ప్లాట్‌ఫాం మధ్య పడిపోయి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ చనిపోయాడు.

# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల




అమరావతి నివాస్ న్యూస్ జూన్ 7

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డ్ సప్లిమెంటరీ ఫలితాలను ఈరోజు ఉదయం విడుదల చేసింది. మే 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను శనివారం ఉదయం విడుదల చేశారు. పరీక్షలు రాసిన విద్యార్థులు రిజల్ట్స్ చెక్ చేసుకోవడానికి డైరెక్ట్ లింక్ ఇదే. ఈ ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ పరీక్షలు 1,35,826 మంది రాశారు. అలాగే సెకండియర్ సప్లిమెంటరీ పరీక్షలు 97,963 మంది రాశారు. అయితే.. ఒకేసారి ఫస్టియర్, సెకండియర్ సప్లిమెంటరీ ఫలితాలను అధికారులు కొద్దిసేపటి క్రితం విడుదల చేశారు. కాగా ఈరోజు విడుదల అయిన సప్లమెంటరీ ఫలితాలను చెక్ చేసుకోవాలి అనుకునే విద్యార్థులు మన మిత్ర వాట్సాప్ నెంబర్ 95523- 00009 అనే నెంబర్ కు వాట్సప్ చేసి ఫలితాలను తెలుసుకోవచ్చు..

# ఈ 8 రంగాలకు ఏ ఐ ముప్పు..! మరో ఐదేళ్లలో ఊహించని విధ్వంసం గ్యారెంటీ..?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) దూసుకెళ్తోంది. ఇది సమీప భవిష్యత్తులో ఉద్యోగాలకు కూడా ముప్పు కలిగిస్తుంది. ఇటీవలి నివేదిక ప్రకారం.. రాబోయే ఐదు సంవత్సరాలలో ఏ ఐ. ఎనిమిది వేర్వేరు రంగాలలో ఉద్యోగాలను నాశనం చేయగలదు. ఇది సేవా పరిశ్రమలో తీవ్రమైన ఆందోళనను రేకెత్తిస్తోంది. డ్రైవింగ్ నుండి కోడింగ్ వరకు, ఏ ఐ విస్తృత శ్రేణి స్థానాలను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సరళంగా చెప్పాలంటే, ఏ ఐ ఒక రూపక 'భస్మాసుర'గా మారవచ్చు, దానిని రూపొందించిన వారి ఉద్యోగాలు కూడా డేంజర్‌లో ఉన్నాయి.

ఎనిమిది రంగాలకు ముప్పు .

వివిధ నివేదికలలో చెప్పినట్లుగా ఐ బి ఎం వంటి కంపెనీలు ఇప్పటికే నియామకాల కోసం ఏ ఐ ఏజెంట్లను నియమించడం ప్రారంభించాయి. హెచ్ ఆర్ రంగం ఏ ఐ. పురోగతికి అతీతం కాదని సూచిస్తుంది. ఐ బి ఎం అడుగుజాడలను అనుసరిస్తూ, అనేక సంస్థలు తమ నియామక ప్రక్రియల కోసం ఏ ఐ. సాంకేతికతలను స్వీకరించే అవకాశం ఉంది.

డ్రైవింగ్ పరిశ్రమలో ఉద్యోగాలను కూడా ఏ ఐ ప్రమాదంలో పడేస్తుందని పరిశోధకులు సూచిస్తున్నారు. స్వయంప్రతిపత్త వాహనాల అభివృద్ధి కొనసాగుతోంది, అవి పూర్తిగా పనిచేసిన తర్వాత, ఏ ఐ మీ వ్యక్తిగత డ్రైవర్‌గా పనిచేయగలదు, రాబోయే ఐదు సంవత్సరాలలో చాలా మంది డ్రైవర్ల అవసరం లేకుండా చేస్తుంది.

కోడింగ్ రంగం తీవ్రంగా దెబ్బతింటుంది. గూగుల్ జెమిని డీప్ రీసెర్చ్ వంటి సాధనాలను ప్రవేశపెట్టడంతో, ఏ ఐ ఇప్పుడు మీ తరపున కోడింగ్ చేయగలదు. ప్రాథమిక కోడింగ్ పనులను త్వరలో ఏ ఐ నిర్వహించగలదని నివేదికలు సూచిస్తున్నాయి, ఈ రంగంలోకి ప్రవేశించే కొత్తవారికి గణనీయమైన సవాళ్లు ఎదురవుతున్నాయి.

ఏ ఐ భద్రతా రంగంలో ఉద్యోగాలకు ముప్పు కలిగిస్తుంది ఎందుకంటే ఇది వ్యక్తిగత సైబర్ సెక్యూరిటీ అసిస్టెంట్‌గా పనిచేయగలదు, వ్యక్తులు పెద్ద ఎత్తున సైబర్ మోసాలను నివారించడంలో సహాయపడుతుంది. ఇమెయిల్ నివేదికలు, రోజువారీ పనులు, మరిన్నింటిని నిర్వహించగల ఏ ఐ సాంకేతికతల వల్ల వ్యక్తిగత సహాయకులు లేదా కార్యదర్శులు కూడా తమ పాత్రలను తగ్గించుకోవచ్చు.

ఆన్‌లైన్ సందేశాలను పంపడం నుండి విచారణలకు ప్రతిస్పందించడం వరకు ఏ ఐ ప్రతిదానినీ ఆక్రమించుకుంటుంది కాబట్టి అమ్మకాలలో ఉద్యోగాలు కూడా ప్రమాదంలో ఉన్నాయి. ఉత్పత్తి జాబితాలు, కస్టమర్ కమ్యూనికేషన్‌ల కోసం ఏ ఐ సాధనాలను ఉపయోగించుకోవడానికి ఇ-కామర్స్ వ్యాపారాలు సిద్ధంగా ఉన్నాయి.

అంతేకాకుండా, రాబోయే ఐదు సంవత్సరాలలో రెస్టారెంట్ పరిశ్రమలోకి ఏ ఐ ప్రవేశించవచ్చు, ఆర్డర్ తీసుకోవడం, రసీదు ఉత్పత్తి, వంటలను వడ్డించడం వంటి పనులను ఆటోమేట్ చేస్తుంది. ముఖ్యంగా, కోల్‌కతా, లండన్ వంటి నగరాలు ఇప్పటికే ఆహారాన్ని అందించడానికి రోబోలను ఉపయోగిస్తున్నాయి.

చివరగా, ఏ ఐ ప్రభావం సోషల్ మీడియాలో బ్రాండింగ్, కంటెంట్ మేనేజ్‌మెంట్ వరకు విస్తరించింది, అంటే ఏ ఐ సాంకేతికత మరింత విస్తృతంగా మారుతున్నందున ఈ రంగాలలోని ఉద్యోగాలు కూడా అంతరాయాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది.

# కొందరు మీడియా సోదరులు తప్పుడు ప్రచారం చేయడం పద్ధతి కాదు

## ఆధారాలు ఉంటే బయటబెట్టండి ఎంతటి వారు అయినా తప్పకుండ చర్యలు తీసుకుంటాం




మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 7

గడిచిన పదేండ్ల లో కె సి ఆర్ ఇల్లులే ఇవ్వలేదు అప్పుడు బి.ఆర్.ఎస్ బి.జె పి. నాయకులు నోరుమూకొని ఉండి ఈ రోజు పేదలకి ఒకేసారి 5000 వేలు ఇచ్చేసరికి కడుపు మండి తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇప్పుడు 5000 వేల మందికి ఇస్తున్నాం మిగతావి కూడ అతి త్వరలోనే ఇస్తాం.

మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.

శనివారం రోజున మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతు...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సోంతింటి కళ ను నెరవేర్చలనే ఉద్యేశం తో రాష్ట్రము లో ప్రతి నియోజకవర్గం లో 3500 వందల ఇండ్ల మంజురు ప్రక్రియ జరగగా ములుగు నియోజకవర్గం లో 3500ా నుండి అదనంగా 1500 వందల ఇండ్లు మంజూరు చేపించగా జిల్లా అధికార యంత్రాంగం తో ఎంక్వెరి చేసి సరైన అర్హులకే పట్టాలు మంజూరు చేయగా కొందరు విలేకరులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి కొందరు నాయకులు డబ్బులు వసూల్ చేస్తున్నారు అని కావాలనే బట్ట కాల్చి మీద వేసేట్లు అసత్య ప్రచారం చేస్తున్నరు ఆధారం లేని ప్రచారాలు చేయకుండా మీ దగ్గర ఆధారాలు ఉంటే మీరు బయటపెట్టండి తీసుకున్న నాయకులు ఎంతటి వారు అయినా ఎవ్వరిని ఉపేక్షింది లేదు కచ్చితంగా చర్యలు తీసుకుంటాం, పార్టీ నీ బద్నామ్ చేయాలి అని తప్పుడు వార్తలు రాస్తే వారిపై కూడ చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం అని తెలియజేస్తూ అదేవిధంగా ములుగు జిల్లా లో చాలా మంది నిరుపేద కుటుంబాలు వున్నాయి ఒకేసారి అందరికి సంక్షేమ పథకాలు అందవు అనే విషయం ను గుర్తుపెట్టుకోవాలి మొదట విడుత లో 3500ం1500 = 5000 వచ్చాయి రెండవ విడుతా కూడ ఉంటుంది ఈ పథకం నిరంతరం జరుగుతుంది అర్హులు అయినా ప్రతి కుటుంబం కు సంక్షేమ పథకం లభిస్తుంది అదేవిధంగా ఈ విడుత లో లబ్ధిదారులకు ఇచ్చిన ఇండ్ల పట్టలలో ఎవరు అయినా అనర్హులకు వస్తే మీరు జిల్లా కలెక్టర్ కి, ఎంపీడీఓ పిర్యాదు చేయండి ఎంక్వెరి చేసి రిమూవ్ చేయడం జరుగుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో....

జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు జంగం భాను చందర్, మాజీ సర్పంచ్ పైగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల నరేష్, బట్ట రామారావు,మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# 18 నుంచి గ్రూప్-3 సర్టిఫికెట్ వెరిఫికేషన్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7

హైదరాబాద్, జూన్ 7 గ్రూప్-3 పోస్టుల భర్తీలో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్‌ను టీజీపీఎస్సీ శుక్రవారం విడుదల చేసింది. ఈ నెల 18 నుంచి జూలై 8 వరకు అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఈ షెడ్యూల్‌లో హాజరుకాలేని వారి కోసం జూలై 9న రిజర్వ్‌డేగా ప్రకటించారు. నాంపల్లిలోని తెలుగు వర్సిటీ ప్రాంగణంలో వెరిఫికేషన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. 1,388 పోస్టుల భర్తీకి గ్రూప్-3 నోటిఫికేషన్ విడుదల చేయగా, రాత పరీక్షను నిర్వహించి జీఆర్‌ఎల్‌ను సైతం ప్రకటించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్, వెరిఫికేషన్‌కు హాజరయ్యే వారి వివరాలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 17 నుంచి జూలై 9 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చని కమిషన్ తెలిపింది.

ఇంకా చదవల్సిన వార్తలు

16న గ్రూప్-1 సర్టిఫికెట్ వెరిఫికేషన్

గ్రూప్-1 పోస్టుల భర్తీలో భాగంగా మరికొందరు అభ్యర్థులకు ఈ నెల 16న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ వెల్లడించింది. ఇప్పటికే రెండు విడతల వెరిఫికేషన్ ముగియగా, మూడో విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే వారి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని కమిషన్ వెల్లడించింది. హాజరుకాలేని వారి కోసం ఈ నెల 17న రిజర్వ్‌డేగా ప్రకటించారు. వివరాల కోసం కమిషన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని నవీన్ తెలిపారు.


# భారీగా పట్టుబడ్డ గంజాయి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 7**

భారీగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అశ్వాపురం పోలీసులు పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని గొల్లగూడెం వద్ద సీతారామ కెనాల్ బ్రిడ్జి ప్రాంతంలో ఒక కారులో వెనుక సీటులో దాచిన స్థితిలో 132 కిలోల గంజాయిను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంచనా ప్రకారం దీని విలువ సుమారు రూ. 66 లక్షల 20 వేల రూపాయలు ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం శిశువు మృతి ..టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు


Recieved on 06/06/2025 at 08.10 hrs
As per Content of the above Petition i have registered a Cr

**కరీంనగర్, నివాస్ న్యూస్ జూన్ 7**

కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శిశువు మృతి చెందినట్లు ఒక కుటుంబం ఆరోపించింది. ఈ ఘటనపై బాధితులు శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చెందిన వనిత అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే ఆసుపత్రిలో డాక్టర్లు మరియు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని, సకాలంలో చికిత్స అందించకపోవడం వల్ల శిశువు మృతి చెందిందని వనిత భర్త మహేశ్ పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు అధికారులను కోరుతున్నారు. ఈ ఘటనపై టూ టౌన్ పోలీసులు విచారణ ప్రారంభించారు.

# ముగ్గురు అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల అరెస్టు



అరెస్ట్ చేసిన నిందితులు:

1. Prasad Suresh Guvahane S/o: Suresh Guvahane,Caste: Hindu Maratha,Occupation: IFB Showroom Supervisor
R/o: Yevali, Taluka - Bhor, Pune District, Maharashtra, PIN - 412206
2. Chandan Vittal Gavane,S/o: Vittal Gavane,Caste: OC (Hindu-Maratha),Occupation: Private Job
R/o: Yewali, Post - Bhatghar, Taluka - Bhor (M), Pune District, Maharashtra, PIN - 412206
3. Shreyas Mukund Koli, S/o: Mukund Koli, వయసు: 26 సంవత్సరాలు,Caste: ST (Adivasi),Occupation: Mechanic
R/o: Mouli Nagar, Wasi, Osmanabad District, Maharashtra

**కరీంనగర్, నివాస్ న్యూస్ జూన్ 07**

బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్, రేటింగ్ రివ్యూ ప్రకటనలు, పార్ట్ టైం ఉద్యోగాలని అమాయకులకు వల వేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లను కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ నరసింహా రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందం మహారాష్ట్రలోని పూణె, ఉస్మానాబాద్ జిల్లాలో సైబర్ నేరగాళ్లను పట్టుకున్నట్లు కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులు ప్రకటన విడుదలచేశారు. దీంతో పాటుగా సైబర్ మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# మేయర్ విజయలక్ష్మి కి ఫోన్ కాల్ వేధింపులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

హైదరాబాద్ జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఫోన్ చేసి ఓ దుండగుడు వేధించాడు. అర్ధరాత్రి ఫోన్‌లు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. మేయర్‌తో పాటు, ఆమె తండ్రి కేశవరావు అంతు చూస్తానంటూ వాయిస్ మెసేజ్‌లు పెట్టాడు. బోరబండలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన సర్దార్‌కి చెందిన వ్యక్తిగా చెప్పుకొచ్చాడు. అసభ్యకరమైన పదజాలంతో బెదిరిస్తున్నాడంటూ మేయర్ పీఆర్‌వో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న బంజారాహిల్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళల్ని అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడమే

అమరావతి :**నివాస్ న్యూస్ ప్రతినిధి** మహిళల్ని అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిపై విషం చిమ్మేందుకు మహిళా లోకాన్ని కించపరిచిన వైఎస్ జగన్ గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధాని అని, భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని పేర్కొన్నారు.

# అక్రమంగా ఇసుక తవ్వేస్తున్నారు



యు.కొత్తపల్లి(కాకినాడ జిల్లా) :**నివాస్ న్యూస్ ప్రతినిధి** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం మల్లివారితోట గ్రామంలోని తీరంలో ఇసుకను అక్రమంగా తవ్వేస్తున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి సమయాల్లో లారీల్లో ఇసుక తరలిపోతుందని, వాటిని అరికట్టాల్సిన పోలీసులకు రేచీకటి వచ్చిందని, వారికి ప్రత్యేక కళ్లద్దాలు వేయించాలని ఎద్దేవా చేశారు. మల్లివారితోట గ్రామంలో అక్రమ తవ్వకాలు నిర్వహించిన ప్రాంతాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పేదలు నాలుగు తట్టల మట్టిని, ఇసుకను తవ్వుకుంటే అరెస్టులు చేసి శిక్షిస్తున్నారని, వందల లారీల్లో తరలిపోతున్న ఇసుక అధికారులకు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. కొత్తపల్లి మండలంలో కొంతమంది జనసేన నాయకులు బండు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారికి అండగా ఉంటున్నారని ఆరోపించారు. రమణక్కపేట గ్రామంలోనూ రోజుకు రెండు వందల నుంచి 300 లారీల ఇసుక తరలిపోతున్నా పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఎందుకు కనిపించట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమార్కులతో పోలీసులు కుమ్మక్కవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



ఏలూరు : **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏలూరును మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. నాషా ముక్త్ భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏలూరు ఆశ్రం మెడికల్ కళాశాల క్రికెట్ మైదానంలో రెండు రోజుల పాటు జరుగుతున్న ఇంటర్ డిపార్ట్‌మెంటల్ క్రికెట్ పోటీలను ఆమె శనివారం ప్రారంభించారు. అనంతరం ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ క్రీడాకారులను ప్రోత్సహించారు. తొలుత పోటీలో పాల్గొంటున్న ఆరు జట్ల క్రీడాకారులను కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ పరిచయం చేసుకున్నారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించడంతో పాటు మాదక ద్రవ్యాల అమ్మకం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని 1972, 14446 టోల్ ఫ్రీ నెంబర్లకు అందించాలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను వివిధ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకునేలా చైతన్య పరచాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా చేసే వారిపై కఠినమైన శిక్షలు పడేలా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మీడియా, రెవెన్యూ జట్ల మధ్య తొలి మ్యాచ్ నిర్వహించగా టాస్ గెలిచి రెవెన్యూ టీమ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.రామ్‌కుమార్, డిఎస్‌డిఒ బి.శ్రీనివాసరావు, సెట్‌వెల్ సిఇఒ ప్రభాకర్, ఎన్‌జిఒ నాయకులు చోడగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం



జగ్గంపేట :**నివాస్ న్యూస్ ప్రతినిధి** గోకవరం రోడ్డులోని కోడూరి రంగారావు లయన్స్ జిల్లా కంటి హాస్పటల్ వద్ద శనివారం 108వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ కొత్త వెంకటేశ్వరరావు హాజరై లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మేల్విన్ జోన్స్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 7వ తేదీ 1917లో లయన్స్ క్లబ్ స్థాపించబడిందన్నారు. ఈ సంస్థని మేల్విన్ జోన్స్ స్థాపించారని, 206 దేశాలలో 44,500 క్లబ్బుల ద్వారా, 13 లక్షల మంది సభ్యులు సేవలు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి దయానా, హాస్పిటల్ ఇన్చార్జ్ గంగరాజు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, ఆసుపత్రి సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వలింగ వివాహానికి చట్టపరమైన గుర్తింపు లేదు మద్రాస్ హైకోర్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7**

మద్రాస్ హైకోర్టు స్వలింగ జంటలను ఉద్దేశించి కీలకమైన వ్యాఖ్యలు చేసింది. కేవలం వివాహమే కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఏకైక మార్గం కాదని తెలియజేసింది. అంతేకాకుండా ఇటువంటి జంటల కోసం "ఎంపిక చేసుకున్న కుటుంబం" అనే భావన ఎల్‌జీబీటీక్యూఐఏం చట్టంలో గుర్తింపుతో కూడిన ఆమోదం లభించిందని గుర్తుచేసింది.

న్యూఢిల్లీ: స్వలింగ బంధాల గురించి మద్రాస్ హైకోర్టు ఒక కీలకమైన వ్యాఖ్య చేస్తూ "కేవలం వివాహమే కుటుంబ ఏర్పాటుకు ఏకైక విధానం కాదు. ఇటువంటి జంటల కోసం "ఎంపిక చేసుకున్న కుటుంబం" భావనకు ఎల్‌జీబీటీక్యూఐఏం చట్టంలో ఆమోదం లభించబడింది. అంటే, ఒకవేళ ఎవరైనా కోరుకుంటే వివాహం చేసుకోకుండా కూడా ఒక కుటుంబంలా ఉండవచ్చు" అని తెలియజేసింది.

కథనం ప్రకారం, తనకు ఇష్టమైన మహిళతో జీవితం పంచుకోవాలనే కోరిక ఉన్న మరో మహిళకు ఉపశమనమిస్తూ మద్రాస్ హైకోర్టు తీర్పును వెలువరించింది. "కుటుంబం ఏర్పాటు కోసం వివాహమే ఏకైక విధానం కాదని, ఎల్‌జీబీటీక్యూఐఏం చట్టంలో దీనికి సంబంధించిన దాని గురించి చాలా బాగా పొందుపరచబడింది" అని తెలియజేసింది.

ఒక 25 ఏళ్ల అమ్మాయికు సంబంధించిన తన తోటి మహిళ హెబియస్ కార్పస్ పిటీషన్‌ను వేసింది. ఈ పిటీషన్ మీద జస్టిస్ జీఆర్ స్వామినాథన్, జస్టిస్ వీ లక్ష్మీనారాయణన్ ధర్మాసనం తీర్పును వెలువరించింది. అయితే, 25 ఏళ్ల అమ్మాయికు సంబంధించిన కుటుంబ సభ్యులు ఆ అమ్మాయి కోరికకు విరుద్ధంగా తనను బంధించారు.

న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, "బంధించిన వ్యక్తి పిటిషన్‌దారు(మహిళ)తో వెళ్లే అధికారం ఉంది. అమ్మాయిని తన కుటుంబ సభ్యులు తన కోరికకు విరుద్ధంగా ఆపకూడదు" అని ధర్మాసనం తెలియజేసింది. అమ్మాయి కుటుంబ సభ్యులు "వారి వ్యక్తిగత స్వేచ్ఛలో కలగజేసుకోవడా"న్ని కూడా కోర్టు తప్పుబట్టింది. ఈ ఇద్దరు అమ్మాయిల జంటకు అవసరానికి అనుగుణంగా తగిన రక్షణ ఇవ్వడానికి ఆ ప్రాంత పోలీసులకు కోర్టు ఆదేశాన్ని జారీ చేసింది. స్వలింగ జంటల మధ్య వివాహానికి చట్టబద్ధత కల్పించబడలేదని, కానీ వాళ్లు కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని సుప్రియా చక్రవర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించినట్టుగా కోర్టు గుర్తుచేసింది. అమ్మాయిని అనివార్యంగా తన తల్లిదండ్రులతో వెళ్లేలా చేసినందుకు పోలీసులను కోర్టు విమర్శించింది. పిటీషన్‌లో ఎక్కడ కూడా తమ బంధానికి సంబంధించిన వాస్తవరూపం గురించి పిటీషన్‌దారు ప్రస్తావించలేదని బేంచ్ పేర్కొన్నది. కానీ, స్వయంగా తనను ఒక దగ్గరి మిత్రురాలిగా తెలిపిందని చెప్పుకొచ్చింది. తాము వారి తటపటాయింపును అర్థం చేసుకుంటామని, సమాజం ఇప్పటికి కూడా సంప్రదాయవాదంలో నుంచి బయటకు రాకపోవడానికి ప్రస్తుత పరిస్థితి అద్దంపడుతుందని కోర్టు చెప్పింది. తమిళనాడులోని వెల్లోర్ జిల్లా గుడియాథం, పుదుచ్చేరి పరిధిలోని రెడ్డీయార్‌పాలయం ఇంకా కర్ణాటకలోని జీవన్ బీమా నగర్ పోలీసులను కూడా కోర్టు విమర్శించింది. ఎందుకంటే, వాళ్లు పిటీషన్‌దారు ద్వారా పంపినటువంటి అత్యవసర సందేశానికి ప్రత్యుత్తరం ఇవ్వలేదు. ఇంకా తన తోటి అమ్మాయిని తన తల్లిదండ్రులతో అనివార్యంగా వెళ్లేలా చేశారు.

# సామాజిక సేవలో మరో ముందడుగు 7,41,000 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఆవుల రాజిరెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్7

నర్సాపూర్ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో నేడు పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్. ఆవుల రాజిరెడ్డి చిలిప్ చెడ్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) నుండి మంజూరైన రూ.7,41,000 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు అందించిన ఆర్థిక సహాయాన్ని స్వీకరిస్తూ, తమ కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. వారు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యంగా ఆవుల రాజిరెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆవుల రాజిరెడ్డి "ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే మా లక్ష్యం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యం. ఈ సహాయ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# దుంపెల్లిగూడెం గ్రామం నందు సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి





గోవిందరావుపేట మండలం నివాస్ న్యూస్ జూన్ 7

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఎస్.సి.సబ్ ప్లాన్ చట్టం కింద వచ్చిన సీసీ రోడ్ల శంకుస్థాపన.. శనివారం 7వ తారీకు రోజున గోవిందరావుపేట మండల దుంపెల్లిగూడెం గ్రామంలో ఎస్.స్. సబ్ ప్లాన్ చట్టం కింద వచ్చిన సీసీ రోడ్లను ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి గారు కొబ్బరి కాయ కొట్టి సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బొల్లు కుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్ల జనార్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సామ నరేందర్ రెడ్డి, కందుల అశోక్, బద్దం పద్మారెడ్డి, లింగంపల్లి యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్ టి సి పరకాల డిపోలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గోవర్ధన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

**హనుమకొండ జిల్లా జూన్ 8 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**



టీజీఎస్ ఆర్ టి సి పరకాల డిపో లో ఇటీవల పదవి విరమణ పొందిన శ్రీ రామకృష్ణ నాయక్ హెడ్ కానిస్టేబుల్ స్థానంలో సిరిసిల్ల డిపో నుండి పరకాల డిపోకు వచ్చినారు ,హెడ్ కానిస్టేబుల్ గా రాజేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టినారు, ఈ శుభ సందర్భంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల వారు కలిసి, పరకాల డిపోకు హెడ్ కానిస్టేబుల్ గా రాజేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో కమిటీ వారు వారిని కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు, వీరిలో లావుడియా గోవర్ధన్ నాయక్( ప్రెసిడెంట్), శ్రీ ఏకే స్వామి ( డిపో గ్యారేజీ సెక్రెటరీ) కలిసి నూతనంగా వచ్చిన హెడ్ కాన్స్టేబుల్ రాజేందర్ రెడ్డి ని పూలమాలు, శాలువాతో ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా డిపో సెక్రెటరీ ఈ ఆర్ ప్రసాద్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీని బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, కుల రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని, సంస్థ మన్నలను పొందడానికి అందరు కలిసికట్టుగా పని చేయాలని, కొత్తగా బాధ్యతలు చేపట్టిన హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు ఒక ప్రకటన లో తెలియజేసనారు, ఈ కార్యక్రమంలో భరత్ కుమార్ కానిస్టేబుల్, చీఫ్ అడ్వైజర్ పి.సూరయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ. రవీందర్ , చైర్మన్ డి.మోహన్ ట్రెజరర్ శ్రీమతి సునీత తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్షరానికి సంకెళ్లు వేస్తే...!

**ప్రజాస్వామ్యానికి చీకటి రోజే!**
**"జర్నలిస్టుల గొంతు నొక్కితే !**
**సమాజం చీకట్లో మునిగుతుంది. !"**
**అక్షరానికి సంకెళ్లు వేసిన పాలకుల చరిత్ర చీకటిగా మిగిలింది!**
**ప్రెస్ స్వేచ్ఛపై దాడి కాదు..!**
**ఇది ప్రజాస్వామ్య గుండెపై వేట!**
**రిపోర్టు రాస్తే కేసులా..?**
**రెహమాన్‌పై కేసు తక్షణమే వెనక్కి తీసుకోవాలి!**
**జర్నలిస్టుల గొంతు నొక్కితే -!**
**ప్రజల భవిష్యత్తు అంధకారమే..!**
**చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**
**"అక్షర ఆయుధం అన్వస్త్రం లాంటిది**
**- దాన్ని ముట్టుకుంటే చరిత్రనే దహనం చేస్తుంది!"**



హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 7

రైతుల ఆరోగ్యంపై ముప్పు తెస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని బహిరంగం చేసినందుకే "జనం సాక్షి" ఎడిటర్ ముజీబుర్ రెహమాన్పై అక్రమంగా కేసు నమోదు చేయడం, అదే నిజం మాట్లాడిన గళాన్ని మూసేందుకు పెట్టిన సంకెళ్లని తీవ్రంగా ఖండించారు ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్.

ఘటనాస్థలికి వెళ్లని వ్యక్తిపై కేసా? కేవలం వార్త రాసినందుకే శిక్షా?

"ఇది కేవలం రెహమాన్‌పై కేసు కాదు !
ఇది ప్రజలకే సమాచారాన్ని అందించే అక్షర యోధులపై యుద్ధం!"
అని చుంచు కుమార్ ఘాటుగా స్పందించారు.
చుంచు కుమార్ స్పష్టంగా హెచ్చరించారు:
"అధికారాలు ఈరోజు ఉంటాయి రేపు పోతాయి!
కానీ అక్షర సత్యం ఎల్లప్పుడూ నిలుస్తుంది."
"సత్యం కోసం యుద్ధం చేసే జర్నలిస్టులపై కేసులు పెట్టడం అంటే ప్రజాస్వామ్య శవానికి పూసిన గులాబీ పూలు వేసినట్లు!"
"ఇథనాల్ ఫ్యాక్టరీల వల్ల ఆరోగ్యానికి ముప్పు ఉందని రైతులు చెబుతున్నారు. అది పత్రికల్లో రాయడం నేరమా? నిజాలను ప్రజలకు చెప్పినందుకే జర్నలిస్టులపై కేసులా?"
పత్రికా స్వేచ్ఛపై సంకెళ్లు వేసిన ప్రతీ ప్రభుత్వం చరిత్ర పుటల్లో హీనంగా నిలిచింది!
"సత్యాన్ని కప్పిపుచ్చడమే పాలకుల లక్ష్యమైతే పౌరులకీ ప్రజాస్వామ్యానికీ అంధకారం తప్పదు!"
"ప్రశ్నించే గొంతులపై కేసులు పెడుతూ ప్రజల కన్నుల్లోని నిజాన్ని మూయొద్దు! ఒక జర్నలిస్టు గళాన్ని నొక్కడం అంటే – కోట్లాది ప్రజల సమాచారం హక్కును రద్దు చేయడమే!"
ప్రజా ధర్మ పార్టీ స్పష్టంగా చెబుతోంది:
"ఇలాంటి దాడులకు తలవంచే పాత్రికేయులు ఉండరని చరిత్రే చెబుతోంది!"
"జర్నలిస్టుల గళం మూగబోతే – ప్రజల జ్ఞానం చీకటిలో మునిగిపోతుంది!"
"ముజీబ్ రెహమాన్‌పై నమోదైన అక్రమ కేసును తక్షణమే వెనక్కి తీసుకోవాలి!"
"ఇథనాల్ ఫ్యాక్టరీల వల్ల నష్టమైతే – నిజం రాసే మీడియాను ప్రశంసించాలి, కేసులు పెట్టకూడదు!"
పత్రికా వ్యాసంపై అభ్యంతరముంటే ౦ పోలీసు స్టేషన్‌కి కాదు, ప్రెస్ కౌన్సిల్‌కు వెళ్లాలి!
"సత్యాన్ని భయపెట్టే ప్రయత్నం చేసిన ప్రభుత్వాలన్నీ – చరిత్రలో సిగ్గుతో మిగిలిపోయాయి."

"ప్రెస్ ఫ్రీడమ్‌ను తొక్కిన పాలకులు ఎప్పటికీ ప్రజల మనస్సుల్లో స్థానం పొందలేరు!"
జర్నలిస్టులు చీకటిని తిప్పికొట్టే దీపాలు!
వాళ్లు మోగించిన పదాలు – ప్రజల మెదళ్లను కదిలించేవి,
వాళ్ల కలమా కాదు – ప్రజల శబ్దం!

# "మోడీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమే..!"

**పిట్ట శ్రీనివాస్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది**
**పేదల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం విప్లవాత్మక మార్గంలో ముందడుగు!**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 7

"పేద ప్రజల సంక్షేమమే మాకు అగ్ర ప్రాధాన్యం. ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం౦ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ఉంది" అని పేర్కొన్నారు బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు, సుప్రీంకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాస్ రెడ్డి. మోదీ పాలన – అభివృద్ధి మార్గంలో సమ్మిళిత దృష్టికోణం "గత పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న పలు విప్లవాత్మక నిర్ణయాలు, పేదరికం నుంచి బయటపడేందుకు, ప్రజలు స్వయం సమృద్ధి సాధించేందుకు స్ఫూర్తిదాయకంగా మారాయి," అని అన్నారు శ్రీనివాస్ రెడ్డి.

పథకాలు ౦ పేదలకు భరోసా
పీఎం ఆవాస్ యోజన: లక్షల మందికి స్వంత గృహం
పీఎం ఉజ్వలా యోజన: ఇంటింటికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు
జన్ ధన్ యోజన: పేదలకు బ్యాంకింగ్ సదుపాయాలు
ఆయుష్మాన్ భారత్: ఉచిత ఆరోగ్య సేవలు
గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి: గ్రామీణ భారతానికి ఆధునిక సౌకర్యాలు

"ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేందుకు ఎన్డీఏ కట్టుబడి ఉంది!"

"మోదీ సర్కార్ 3.0 అధికారంలోకి వచ్చి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కాబోతోంది. ఇది ఏకధాటిగా 11 ఏళ్ల ప్రధాని పదవిలో కొనసాగుతున్న ఘనత," అని తెలిపారు.

"మేము నమ్మే అభివృద్ధి అనేది – ప్రతి ఒక్కరికి సాధికారత కలిగించేందుకు, ప్రజల గౌరవ జీవనానికి మార్గం వేయడమే" అని పిట్ట శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.



పేదల చేతకై సమృద్ధి భారత్!

"స్వయం సమృద్ధి భారత్ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కల్పించేలా ౦ బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో నూతన దిశగా ప్రయాణిస్తోంది."

# దేశంలోనే గుర్తింపు గల బీచ్‌గా చేస్తా : మంత్రి కొల్లు రవీంద్ర

కృష్ణా : నివాస్ న్యూస్ ప్రతినిధి :మంగినపూడి బీచ్ ను దేశంలోనే ఒక గుర్తింపు గల బీచ్ గా తీర్చిదిద్దుతామని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మసూల బీచ్ ఫెస్ట్-2025 వేడుకల్లో భాగంగా మూడవరోజు శనివారం మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. మంత్రి తో పాటు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తదితరులున్నారు. ముందుగా మంత్రి రవీంద్ర పారా గ్లైడింగ్ చేశారు. అనంతరం మంత్రి రవీంద్ర మాట్లాడుతూ మంగినపూడి బీచ్ లో మసులా ఫెస్ట్ – 2025 కు సందర్శకులు విశేషంగా లక్షలాది ప్రజలు నిత్యం తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. బీచ్ ఫెస్టివల్ లో భాగంగా ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్, పారా గ్లైడింగ్, హెలీ రైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నా యన్నారు. సాయంత్రం సమయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల ను వేలాదిగా తిలకించటం గర్వంగా ఉందన్నారు. పారా గ్లైడింగ్ అనుభవం ఎంతో బాగుందని, విహంగ వీక్షణం లో బీచ్ అందాలు మరింత శోభాయ మానం సంతరించుకున్నాయని తెలిపారు. బీచ్ లో రక్షణ ఏర్పాట్లపై అధికారులు తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు సైతం తలెత్తకుండా పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలు బాగున్నాయన్నారు. అనంతరం కయా కింగ్ పోటీలను మంత్రి రవీంద్ర



తిలకించారు. ఈ సందర్భంగా అర్జున అవార్డు గ్రహీత , కయా కింగ్ కోచ్ జయంత కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. కయా కింగ్ క్రీడాకారులకు మంత్రి చేతుల మీదుగా జెర్సీలను అందజేశారు. ఇకపై ప్రతి ఏడాది ఈ బీచ్ లో కయాకింగ్ తదితర వాటర్ స్పోర్ట్స్ ను నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జాతీయ అంతర్జాతీయ పోటీలను సైతం మంగినపూడి బీచ్ లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. బీచ్ లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు.. వైద్య శిబిరంలో అందుతున్న సేవలను గురించి తెలుసుకున్నారు.. అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు.. వారు సమాధానం తో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ అని మిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా, స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలన్న సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పూర్వం నుంచి ఎంతో పేరున్న బీచ్ కు మరింత పేరు తీసుకువచ్చేలా బీచ్ స్పోర్ట్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారిలోని ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ కు హబ్ గా మంగినపూడి బీచ్ ని తీర్చిదిద్దుతామన్నారు. బీచ్ వాలీబాల్, బీచ్ కబడి క్రీడల పట్ల ఇక్కడ ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదని అన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు కుదేలయ్యాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే సంక్షేమ, అభివృద్ధి పై దృష్టి పెట్టడంతో మన రాష్ట్రానికి పెట్టుబడులు తరలి వస్తున్నాయన్నారు. మంగినపూడి బీచ్ పేరు దేశమంతా మార్మోగిపోయేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. మచిలీ పట్నం నుండి బీచ్ వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ**
**పర్యాటక ప్రదేశంలో 13 వ రోజు యోగభ్యాస జిల్లా స్థాయి యోగంధ్రా**
**సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ , జిలా యాత్రాంగం ఆధ్వర్యంలో కడియపులంక సత్యదేవ నర్సరీలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర-2025 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**
**డ్రగ్స్ నివారణ, సహాయం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ ఈగల్ పోస్టర్ విడుదల చేసిన మంత్రి దుర్గేష్**
**యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి.. యోగా సాధన అలవాటుగా మారాలి**
**జూన్ 8 న ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాంట్ ట్రంక్ రోడ్డు మార్గంలో సెలబ్రిటిలతో యోగాంధ్రా**
**మామిడి మొక్కలకు యోగాంధ్ర 11, పిఎస్ఎన్ 5 నామకరణం చేసిన మంత్రి, కలెక్టర్**
**- మంత్రి కందుల దుర్గేష్ - కలెక్టర్ పి ప్రశాంతి**









కడియం రాజమహేంద్రవరం:నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రతి ఒక్కరు యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మానసిక సమస్యలు, అనారోగ్యం దూరమ వుతాయని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలంలోని కడియపులంక లోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సత్యదేవ నర్సరీలో నిర్వహించిన యోగాంధ్ర -2025 కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక ప్రజా ప్రతినిధి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఇతర అధికారులతో కలిసి సూర్యనమస్కారం, ప్రాణాయామం తదితర యోగాసనాలు వేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నివారణ, సహాయం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఫోర్స్‌మెంట్)కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను మంత్రి దుర్గేష్ కలెక్టర్ ప్రశాంతి తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మానసిక ఒత్తిడిని తట్టుకునేందుకు యోగాతో పాటు ధ్యానం, శారీరక వ్యాయామం కూడా చేయాలని తద్వారా మంచి మార్గం వైపు పయనించవచ్చని సూచించారు. యోగాంధ్రతో ఆరోగ్యాంధ్రను తీర్చిదిద్దుతామన్నారు. జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ప్రధానమంత్రి విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా యోగా ఆవశ్యకతను వివరిస్తూ వివిధ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలియజేశారు.యోగా ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగంగా చేసుకోవాలని,ప్రజలంతా యోగాభ్యాసం చేయాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, యోగాను రోజువారీ జీవనశైలిలో భాగంగా చేయడం,హొ ప్రజలలో ఆరోగ్యపు అలవాట్లను అభివృద్ధి చేయడం అనే సంకల్పంతో యోగా అనేది ఒక ప్రక్రియగా చేస్తున్నాం అని పేర్కొన్నారు. యోగా సాధన కార్యక్రమం ఒక్కరోజు కి పరిమితం కారాదని, అందులో భాగంగానే ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నెల రోజుల పాటు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. మన శరీరం లో సమతుల్యత కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా యోగా సాధన తో ఎంతో మేలు చేకూరుతుందన్నారు.హొ యోగా సాధన నిత్యం చేయడాన్నీ ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలనీ కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ప్రపంచానికి యోగాను భారత దేశం పరిచయం చేయడం జరిగిందని తెలిపారు . 170 దేశాలకి పైగా యోగాను పరిచయం చేయడం జరిగిందని తెలిపారు.

# శాతవాహనా కళాశాల కూల్చివేతపై నిరసన

విజయవాడ నివాస్ న్యూస్ ప్రతినిధి విజయవాడ శాతవాహన కళాశాల భవనాలను కూల్చివేసి, ఆ స్థలాన్ని కబ్జాకోరులు ఆక్రమించడాన్ని నిరసిస్తూ శనివారం సిపిఎం తలపెట్టిన ధర్నా కార్యక్రమం పోలీసుల అత్యుత్సాహంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఆ కశాశాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నిర్వహించాలని ఆందోళనకారులు డిమాండ్ చేయగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, కళాశాల పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో తోపులాటలు, పెనుగులాటలు జరిగాయి. ఎండను సైతం లెక్క చేయకుండా ప్రశాంతంగా నిరసన తెలిపిన అనంతరం కళాశాల శిధిలాలను పరిశీలించడానికి నలుగురిని లోపలికి అనుమతించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు గవర్నర్‌పేట సిఐ అడపా నాగమురళీని కోరారు. అందుకు సిఐ అంగీకరించలేదు. ఈ క్రమంలో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య వాదోపవాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఒకరిద్దరు ఆందోళనకారులు కళాశాల గోడదూకి లోపలికి వెళ్లేందుకు



ప్రయత్నించారు. 'ఈ భూమి మాది' అని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపివేసి ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. శాతవాహన కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలని, కబ్జాకోరుల నుంచి కళాశాల భూమిని కాపాడాలని, కబ్జాకారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు డౌన్‌డౌన్ అంటూ ఆందోళనకారులు చేసిన నినాదాలు హోరెత్తాయి. మహిళలు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున ఈ ధర్నాలో పాల్గన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన విజయవాడ శాతవాహన కళాశాలను కొందరు కోర్టు తీర్పుల పేరుతో అడ్డగోలుగా కబ్జా చేస్తుంటే ప్రభుత్వం కళ్లు మూసుకుని కూర్చుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధుల అండతోనే కబ్జాకారులు రాత్రికి రాత్రే రెచ్చిపోయారన్నారు. విజయవాడ నగర చరిత్రలో ఇలాంటి ఘటన ఎన్నడూ చూడలేదన్నారు. బుల్డోజర్ సంస్కృతి పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం కూల్చివేసిన శిథిలాలను చూడటానికి కూడా పోలీసులు అనుమతించకపోవడం చూస్తే ప్రభుత్వం ఎవరికి అండగా ఉందో అర్థమవుతోందన్నారు. ఇది అర్బన్ సీలింగ్ భూమి అని, కళాశాల యజమానులకు సంబంధం లేదని అన్నారు.

# వంట నిర్వాహకులు నైపుణ్యం పెంచుకోవాలి

మార్కాపురం :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలల్లో వంట నిర్వాహకులు నైపుణ్యం పెంచుకోవాలని, విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించేందుకు ప్రయత్నించాలని మార్కాపురం ఎంఇఒ-2 కె శర్వాణి కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం ఏజెన్సీ నిర్వాహకుల శిక్షణ తరగతులు శుక్రవారం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఇఒ శర్వాణి భోజనం లో రుచి, శుచి, శుభ్రత నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. మెరుగైన పనితీరు కోసం విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు ఇచ్చే ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేటప్పుడు మన పిల్లలుగా భావించాలన్నారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం అసోసి యేట్ చెన్ను దివ్యశ్రీ మాట్లాడారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. పోషికాహార లోపాన్ని, ఆహార బలవర్ధకతతో 'ఎఫ్' గుర్తు కలిగిన నూనె, ఉప్పు, పాలు, ఇతర నిత్యావసర సరుకులను వంట తయారీలో వినియోగించాలన్నారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి తొండమల్ల రంగారావు మాట్లాడుతూ ఆహార బలవర్ధకత ప్రాముఖ్యత, తాగునీరు, పరిసరాల పరిశుభ్రతతో పాటు వంటశాలలో పాటించాల్సి న జాగ్రత్తలు వివరించారు. కాచి చల్లార్చిన నీటిని తాగడం వలన అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు. అనంతరం వంటల పోటీలు నిర్వహించారు. వంటల పోటీల్లో రుచిగా, శుభ్రతగా తయారు చేసిన వారిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. యర్రగొండపాలెం: యర్రగొండపాలెం పట్టణంలోని విద్యాశాఖ భవనంలో శుక్రవారం వంట కార్మికుల శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో బండారు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రధానమైనదని అన్నారు. మధ్యాహ్న భోజన తయారీలో ఎటువంటి లోపాలు ఉండరాదని, ఏమైనా



సమస్యలు వుంటే పాఠశాలల పున్న ప్రారంభంలోపు పరిష్కరించుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సమయ పాలనతో వంటలు వండి రుచికరంగా పోషక విలువలతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. పరిశుభ్రత విషయంలో కానీ, వంట తయారీ విధానంలో కానీ, పదార్థాలు వేసే పరిమాణంలో కానీ, కూరగాయలు తదితర అంశాలతో పాటు వంట కార్మికుల గైర్హాజరు విషయాలలో ఎటువంటి సర్దుబాటు ఉండరాదని చెప్పారు. సక్రమంగా లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంఈవో ఆంజనేయులు మాట్లాడారు. అనంతరం వంట కార్మికులకు కుకింగ్ మేళా నిర్వహించి వండిన పదార్థాలు ప్రదర్శించి పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు ప్రదానం చేశారు. కోర్సు డైరెక్టర్ మల్లూ నాయక్, సిఆర్‌పిలు, మండలంలోని వంట కార్మికులు పాల్గొన్నారు.

# డిఎస్‌సి పరీక్షలు తొలిరోజు ప్రశాంతం

గుంటూరు , పల్నాడు జిల్లా :నివాస్ న్యూస్ ప్రతినిధి ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 14 కేంద్రాల్లో డిఎస్‌సి పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఒక్కో కేంద్రంలో ఉదయం 100 మందికి, మధ్యాహ్నం 100 మందికి పరీక్ష నిర్వహించారు. జిల్లా మొత్తం మీద 25,067 మంది అభ్యర్థులు 43,570 దరఖాస్తులు చేశారు. ఒక్కొ అభ్యర్థి గరిష్టంగా మూడు పరీక్షలకు దరఖాస్తు చేశారు. డిఎస్‌సి నోటిఫికేషన్‌లో పొందుపర్చిన 1,143 పోస్టులకు 25,067 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అయితే ఒక్కొ అభ్యర్థి సగటున రెండు దరఖాస్తులు చేశారు. తొలిరోజు అపశృతులేమీ లేవని అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లాలో మొత్తం 8 కేంద్రాల్లో తొలి రోజు 1200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 1078 మంంది హాజరైనట్లు అధికారులు ప్రకటించారు. మధ్యాహ్నం మూడు కేంద్రాల్లో 567 మంది హాజరు కావాల్సి ఉండగా 438 మంది హాజరయ్యారు. పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో మరో ఆరు కేంద్రాలకు గాను 90 శాతం హాజరైనట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ పరీక్షలను జిల్లా అధికారులు సీరియస్‌గా తీసుకోలేదు. గుంటూరు ఇన్‌ఛార్జి కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు కనీస పరిశీలన కూడా చేయలేదనే విమర్శలు వచ్చాయి. ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని విద్యాశాఖ కమిషనర్ ఆదేశించడంతో బదిలీల బిజీలో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారులు డిఎస్‌సి పరీక్షలను పట్టించుకోలేదని నిరుద్యోగ వర్గాలు విమర్శించాయి.



ఇదిలా ఉండగా డిఎస్‌సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన అభ్యర్థులకు అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఇబ్బందేమీ కలగకుండా అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. అప్రమత్తంగా ఉండి, అవసరమైన వారికి మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని వైద్య శిబిరం సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట డిఇఒ ఎల్.చంద్రకళ, ఇతర అధికారులు ఉన్నారు.

# 'తల్లికి వందనం' ఎప్పుడు?

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి 'ఈ ఏడాది బడులు తెరిచేనాటికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తాం..' ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు ఇటీవల కాలంలో చేసిన ప్రకటనల సారాంశం. నేతలు పదేపదే చెబుతుండటంతో ఆ మేరకు విద్యార్థుల తల్లితండ్రులు కూడా ఆశలు పెట్టుకున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంలో తప్పనిసరిగా మారిన ఖర్చుల భారం నుండి కొంత మేరకైనా ఊరట లభిస్తుందని ఆశించారు. అయితే, ఆచరణలో ఈ ఆశలు నెరవేరడంపై అనుమానలు నెలకొన్నాయి. మరో నాలుగైదు రోజుల్లో బడులు ప్రారంభం అవుతుండగా ఇంతవరకు ఈ పథకానికి సంబంధించిన విధి విధానాలను ప్రభుత్వం ఖరారు చేయకపోవడమే దీనికి కారణం. ఆర్థికశాఖకు కూడా ఈ పథకం అమలుకు ఎటువంటి సూచనలు అందలేదని సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండటంతో ఒకేసారి కాకుండా విడతల వారీగా ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ దిశలో సంకేతాలు ఇస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ ఏడాది ఒకేసారి 'తల్లికి వందనం' పథకం ఉండకపోవచ్చని, మూడు, నాలుగు దఫాలుగా అమలుచేసు అవకాశం ఉందని చర్చ సాగుతోంది. దీనికి సంబంధించి కూడా ఎటువంటి మార్గదర్శకాలు ప్రభుత్వం నుండి రాకపోవడంతో, అవి వస్తే కానీ, తాము ఏమీ చెప్పలేమని అధికారులు అంటున్నారరు. ఈ నేపథ్యంలో ఈ



పథకం పాఠశాలలు తెరిచే నాటికి అమలవుతుందా? అమలు చేస్తే ఎలాంటి నిబంధనలు విధిస్తారు? ఒకేసారి అమలు చేస్తారా? విడతాల వారీగా అమలు చేస్తారా? అనే అనుమానాలు తల్లిదండ్రుల్లో నెలకొన్నాయి

ఆంక్షలు తప్పవా

గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన అమ్మఒడి పథకంలో ఆదాయ పన్ను చెల్లించే వారిని, తెల్లరేషన్ కార్డు లేనివారిని, 300 యూనిట్ల విద్యుత్ వినియోగించేవారిని, కారు కలిగి ఉన్న వారిని, అర్బన్ ప్రాంతంలో 1000 చదరపు అడుగుల స్థలం ఉన్నవారిని మినహాయించిన సంగతి తెలిసిందే. 75శాతం హాజరు నిబంధనను కూడా అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు విధిస్తుందో తెలియాల్సి ఉంది. విద్యుత్ వినియోగం ఆధారంగా ప్రభుత్వ పథకాలకు పేదలను దూరం చేయడం సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాదించారు. గత ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలే అమలు చేస్తారా? లేదంటే విద్యుత్ వినియోగం, కారు నిబంధనలు తొలగిస్తారా? అమలు చేస్తారా? అనేది తెలియాల్సి ఉంది. విధివిధానాలను ఆర్థిక శాఖ విడుదల చేస్తుందని, తమ పరిధి కాదని పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

అర్హులు 65లక్షలు

నిబంధనలు రాకముందే వడబోత కార్యక్రమాన్ని విద్యాశాఖ చేపట్టినట్లు తెలిసింది. 2024-25 విద్యాసంవత్సరంలో 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు రాష్ట్రంలో సుమారు 81 లక్షల మంది విద్యార్థులు చదువుకున్నారు. వీరిలో ఈ పథకానికి సుమారు 65 లక్షల మంది అర్హులని విద్యాశాఖ తేల్చింది. వీరికి ఈ పథకం అమలు చేయడానికి సుమారు రూ.9600కోట్లు అవసరమని విద్యాశాఖ, ఆర్థిక శాఖ అధికారులు లెక్కలు వేశారు. వైసిపి హయంలో ప్రతి ఏటా సుమారు 42-44లక్షల మంది విద్యార్థులను అర్హులుగా తేల్చి ఏటా రూ.6500కోట్లు ఖర్చుచేసింది.

ఆధార్ కేంద్రాల వైపు ప్రజలు పరుగు

ప్రభుత్వం నుంచి ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలు అధికారికంగా ఇప్పటికీ విడుదల కాలేదు. కానీ ఈ పథకం అమలు కావాలంటే విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాను ఆధార్ నెంబర్‌తో, ఎన్‌పిసిఐతో జూన్ 5వ తేదిలోపు లింక్ చేసుకోవాలనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో జరుగుతోంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాలు, బ్యాంక్, గ్రామ, వార్డు సచివాలయాలకు క్యూ కడుతున్నారు.


## కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండిగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

## చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?

దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్టు పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్



సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..

కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక



మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

నివాస్ సినిమా న్యూస్

## దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టింట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించేలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.